## ప్రతి ఒక్కరిలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తి ఉండాలి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**జహీరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరిలో స్వాతంత్ర్యోదమ స్ఫూర్తి నింపడమే వజ్రోత్సవాల లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. బుధవారం పట్టనంలోని మున్సిపల్ కార్యాలయంలో ఫ్రీడమ్ పార్కును ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుతో కలిసి కల్టెకర్ శరత్ విలేఖరులతో మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో వజ్రోత్సవ కార్యక్రమాల నిర్వాహణకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ, గ్రామపంచాయితీలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 13వ తారీఖు వరకు గడపగడపు జాతీయ జండాలు పంపిణి చేయాలని అధికారులన ఆదేశించారు. ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగిరేలా చూడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఫ్రీడమ్ రన్, ర్యాలీలు బ్లడ్ డొనేషన్ క్యాంపులను నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మెదక్ । సంగారెడ్డి । సిద్దిపేట
# వార్త

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

### ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పాలా కాపడుకోవాలి మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక ఎంపిడిఓ కార్యాలయం అవరణలో దుబ్బాక పట్టణ మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, జడ్పిటిసి కడతల రవింధర్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ కైలాసం, వైస్ ఎంపిపి అస్క రవిలతో కలసి ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. ఇంటి పరిసర ప్రాంతా ంలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బానాల శ్రీనివాస్, ఎంపిడిఓ భాస్కర్ శర్మ,తహశీల్దార్ సలీం, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలను నీరు పోస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

## ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

**మెదక్ అర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా వ్యాప్తంగా అజాదీకా అమృత్ మహోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. ఈ మేరకు మెదక్ పట్టణంలోని ఆరవ వార్డులో ఏర్పాటుచేసిన ఫ్రీడమ్ పార్కును సందర్శించారు. వజ్రోత్సవాల్లో 75 మొక్కలను నాటాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ ఫ్రీడమ్ పార్కులో మొక్కలకు నీరు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల నేపథ్యంలో ప్రత్యేకంగా ఆయా చోట్ల ఫ్రీడమ్ పార్కులను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ సూచనల మేరకు ఈ పార్కును ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతివార్డులోనూ స్థల సేకరణ జరిపి పార్కులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం 18వ వార్డును సందర్శించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బాలస్వామి, డీఎస్పీ సైదులు, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ శ్రీహరి, కౌన్సిలర్లు రాగి వనజ, బట్టి లలిత, కౌన్సిలర్లు, స్వయం సహాయ సంఘాల మహిళలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జెండాలు పంపిణీ చేసిన జడ్పీ చైర్‌పర్సన్



జెండాలు పంపిణీచేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి

**కంది, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాలు రెపరెపలాడాలని, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ విమల వీరేశం, డిఎస్‌పి రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్, రూరల్ సిఐ శివలింగం, డిపిఓ సురేశ్‌మోహన్, ఎంపిడిఓ ఏ రవీందర్, ఎంపిపి సరళ, జడ్పీటిసి కొండల్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆర్ స్వప్న, మహేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నందు కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి

### జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ



జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

**చిన్నకోడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా జాతీయ జెండా కార్యక్రమం వైభవంగా నిర్వహించినట్లు సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజా శర్మ అన్నారు. మండల పరిధిలోని గోనెపల్లి, రామునిపట్ల గ్రామాల్లో బుధవారం భారత వజ్రోత్సవాల సందర్భంగా ఇంటింటికి జాతీయ జెండాలు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు ఈనెల 8 నుంచి 21 వరకు వజ్రోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.75వ స్వాతంత్ర వ జ్రోత్సవాలను ప్రభుత్వం ఘనం గా నిర్వహిస్తుందన్నారు. స్వాతంత్ర వజ్రోత్సవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. వనవోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో 75 మొక్కలు నాటారని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, వైస్ ఎంపిపి పాపయ్య, గంగాపూర్ సొసైటీ చైర్మన్ ముల కల కనకరాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కామిని ఉమేష్‌చంద్ర, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కామిని శ్రీనివాస్, సర్పంచ్‌లు స్వరూప ఎల్లగౌడ్, టిఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి పద్మ మల్లేశంగౌడ్, ఎంపిడిఓ శ్రీనివాస్, సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం

### రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ అడ్వైజర్, రిటైర్డు ఐఏఎస్ అధికారి బిపి.ఆచార్య

**ములుగు, ఆగస్టు 10 (ప్రభాతవార్త):** ఎందరో మహనీయుల పోరాట త్యాగ ఫలమే ఈనాటి మన భారతదేశం అని రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ అడ్వైజర్, రిటైర్డు ఐఏఎస్ అధికారి బిపి.ఆచార్య అన్నారు. బుధవారం ములుగు ఫారెస్ట్ కళాశాలలో స్వతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన హరితహారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ అడ్వైజర్ మరియు ములుగు ఫారెస్ట్ కళాశాల పరిశోధన సంస్థ ఫ్యాకల్టీగా వ్యవహరిస్తున్న రిటైర్డు ఐఏఎస్ అధికారి బిపి.ఆచార్య ఫారెస్ట్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న శుభతరుణంలో స్వతంత్ర వజ్రోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం చాలా సంతోషంగా ఉందని, ఎందరో మహనీయుల త్యాగ ఫలమే ఈనాటి మన భారతదేశం అని, ప్రతి ఒక్కరూ ఈ వజ్రోత్సవాలలో పాల్గొని స్వతంత్ర సమరయోధుల స్ఫటిమను యావత్ భారతదేశ వ్యాప్తంగా తెలియజేయాలని ఆయన అన్నారు.

# వజ్రోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

### టెలీ కాన్ఫరెన్స్‌లో అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ హరీష్

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 10 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని, ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులు మొదలుకొని ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ హరీష్ అన్నారు. బుధవారం జిల్లా అధికారులతో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, రమేష్, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు ఎస్పీ బాలస్వామి, జెడ్పీ సీఈవో వెంకట శైలేష్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, డీపీవో తరుణ్ కుమార్, డీఈవో రమేష్ కుమార్, డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, మున్సిపల్‌కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వజ్రోత్సవాల విజయవంతానికి ప్రభుత్వ సూచనల ప్రకారం పక్కాగా నిర్వహించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం దేశభక్తిని చాటే విధంగా కార్యక్రమాల రూపకల్పన చేయడం జరిగిందని, గ్రామ పంచాయితీ, పురపాలక సంఘాల పరిధిలో దేశ భక్తిని చాటే విధంగా ప్రతి రోజు ఒక ప్రత్యేక కార్యక్రమ నిర్వహణ ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇంటింటికీ జాతీయ పతాకాలను పంపిణీ చేసే కార్యక్రమం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, జెండా ఎగురవేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించారు. ఆగస్టు 11, 12న గ్రామస్థాయిలో 13, 14న మండల స్థాయిలో, 16, 17న జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించాలని, ఆగస్టు 18న ఫ్రీడం కప్ చివరి పోటీలు నిర్వహించి విజేతలను నిర్ణయించాలని తెలిపారు. ఆగస్టు 13న ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో జాతీయ జెండా, ఫ్లకార్డులతో విద్యార్థులు, ఉద్యోగులతో ఫ్రీడం ర్యాలీ నిర్వహించాలని, అనంతరం బలూన్‌లను గాల్లోకి వదలాలని తెలిపారు. 16వ తేదీన సామూహిక జాతీయ గీతాలాపన జరగాలని తెలిపారు. 17న జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. వజ్రోత్సవాలకు సంబంధించి ఏఏ తేదీలలో ఏఏ కార్యక్రమాలు నిర్వహించాలనే వివరాలను ఇప్పటికే వివరించామని వజ్రోత్సవాలకు సంబంధించి ఏఏ తేదీలలో ఏఏ కార్యక్రమాలు నిర్వహించాలనే వివరాలను ఇప్పటికే వివరించామని, వజ్రోత్సవాల నిర్వహణకు సంబంధించ ప్రభుత్వం సూచిన విధంగా అధికారులు ఎక్కడా ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయాలని సూచించారు. ఈ విషయం లో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయతో పని చేసేలా ప్రణాళిక రూపొందించి అందుకు అనుగుణంగా చేయాలన్నారు. ఈ నెల 11న ఉదయం 6.30 నుండి 8 గంటల వరకు జిల్లా కేంద్రంతో పాటు ప్రతి మండల కేంద్రంలో ఫ్రీడం రన్ నిర్వహించా లని కలెక్టర్ జిల్లా క్రీడల అధికారి నాగరాజుకు సూచించారు. 12న జాతీయ సమైక్యత కోసం రక్షా బంధన్ నిర్వహించాలని, 13న ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో జాతీయ పతాకాలను, ఫ్లకార్డులతో విద్యార్థులు, ఉద్యోగులతో ఫ్రీడం ర్యాలీ నిర్వహిం చాలని కలెక్టర్ హరీష్ తెలిపారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో ప్రభుత్వ సూచనలు పాటిస్తూ ప్రజా భాగస్వామ్యంతో విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ హరీష్ తెలిపారు.



మూడు రంగుల బెలూన్స్‌తో విద్యార్థులు

## మూడు రంగుల బెలూన్స్‌తో దేశభక్తి చాటిన విద్యార్థులు

**సదాశివపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా బుధవారం సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలో మూడు రంగుల బెలూన్స్‌తో దేశభక్తి చాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం పాల్గొని మాట్లాడుతూ దేశ సమైక్యతకు, దేశ అభివృద్ధికి ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యను అభ్యసించి ఎదగాలని, విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు 75 కాషాయ రంగు, 75 తెలుపురంగు, 75 ఆకుపచ్చరంగు బెలూన్‌లతో జాతీయ భావాన్ని తెలియజేసిన శాంతినికేతన్ విద్యాలయం యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాలయ కరస్పాండెంట్ మాలిపటేల్ ప్రభు, ప్రధానోపాధ్యాయురాలు అరవింద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీ అడుగు జాడల్లో నడిచే పార్టీ కాంగ్రెస్

### డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ప్రజలందరూ సంతోషంగా, శాంతిగా ఉండాలని కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజాస్వామ్య పరిరక్షణ, కాంగ్రెస్ పార్టీ పటిష్టతకై బుధవారం డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని బూర్గుపల్లి నుంచి పాదయాత్ర ప్రారంభించి మాట్లాడారు. మహాత్మాగాంధీ అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ నడుచుకుంటుందన్నారు. మహాత్మాగాంధీ సిద్దాంతాలను ప్రపంచ దేశాలు గౌరవిస్తాయన్నారు. గ్రామాల నుండే దేశం అభివృద్ధి చె ందాలని, రైతులు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి సాధ్యమని నమ్మిన వ్యక్తి గాంధీ, నెహ్రూలు అన్నారు. అహింస మార్గంలో మహాత్మాగాంధీ స్వాతంత్ర పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర తీసుకొచ్చారని తెలిపారు. స్వాతంత్రం వచ్చి 75 యేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐసీసీ పిలుపు మేరకు 75 మందితో 75 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. సిద్దిపేట జిల్లా పరిధిలో 75 కిలోమీటర్ల పాదయాత్ర ఉంటుందన్నారు. మహాత్మాగాంధీ, నెహ్రూ, బాబుజగ్ జీవన్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు,చంద్రశేఖర్ అజాద్, భగత్‌సింగ్, అంబేద్కర్, సర్దార్ వల్లాబాయిపటేల్ ఎందరో మహనుభావులు చేసిన త్యాగాల ఫలితమే మనకు స్వాతంత్రం వచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడతున్నాయన్నారు. ప్రధాని మోడీకి డ్రెస్‌పైన ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదన్నారు. 1200 మంది అత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ సిఎం కెసిఆర్ కుటుంబ పాలనలో బందీగా మారిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు గుణపాఠం చెప్పే సమయం అసన్నమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా నిలుస్తుందన్నారు కార్యక్రమంలో పార్టీ నాయకులు మహేందర్‌రావు, తాడూరి శ్రీనివాస్‌గౌడ్, బొమ్మల యాదగిరి, ఎం.డి ఇమామ్(అత్తు), లక్ష్మీ, అంక్షరెడ్డి, గణేష్, రాములు, బిక్షపతి, అతీక్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీ శ్వేత

## జాతీయ జెండా గొప్పతనం ప్రజలకు తెలియజేయాలి

### సీపీ ఎన్.శ్వేత

**సిద్దిపేట అర్బన్, అగస్టు 10, ప్రభాతవార్త:** జాతీయ జెండా గొప్పతనం ప్రజలకు తెలియజేయాలని సీపీ ఎన్.శ్వేత పోలీసు అధికారులకు సూచించారు. బుధవారం సీపీ కార్యాలయంలో 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా సీపీ కార్యాలయంలో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికితో హర్ దిల్ పే తీరంగ్ (ప్రతి హృదయం పైన జాతీయ జెండా) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వజ్రోత్సవాలలో భాగంగా ప్రతి పోలీసు వాహనంపై జాతీయ జెండా ఉండాలని వజ్రోత్సవాల ముగింపు వరకు ప్రతి పోలీసు అధికారి,హోంగార్డు నుంచి సీపీ వరకు ప్రతి ఒక్కరి గుండెపై జాతీయ పతాకాన్ని ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు మహేందర్, రామచంద్రరావు, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి

**దుబ్బాక, అగస్టు 10, ప్రభాతవార్త:** శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డితో కలిసి బుధవారం పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. రాఖీ పండగ సందర్భంగా మంత్రి హరీష్ రావుకి దుబ్బాక పట్టణ మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనిత, ఎంపిపి కొత్త పుష్పలత, మహిళ కౌన్సిలన్లు, మహిళ సర్పంచులు రాఖీ కట్టారు.

## మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు

**వెల్దుర్తి, ఆగస్టు10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కుడి చెరువు కట్టపై వజ్రోత్సవాలలో భాగంగా సర్పంచి ఆముద భాగ్యమ్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. వజ్రోత్సవాల్లో భాగంగా 75 చిహ్నం వచ్చేలా మొక్కలను నాటారు.అనంతరం ఫ్రీడమ్ రన్‌కు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ఎంపీడీవో జగదీశ్వరచారి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ఫ్రీడమ్ రన్‌ను విజయవంతం చేయాలి... ఎంపీడీవో**

వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 6.30 గంటలకు మండల కేంద్రమైన వెల్దుర్తిలోని కుడి చెరువు కట్ట నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఫ్రీడమ్ రన్ నిర్వహించడం జరుగుంతుందని ఎంపీడీవో జగదీశ్వరచారి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు



ఫ్రీడం పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, జిల్లా కలెక్టర్

## పట్టణంలో ఫ్రీడం పార్కు ప్రారంభం

**జహీరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌తో కలిసి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఫ్రీడమ్ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్కులో మొక్కలు నాటారు. కార్యాలయ ఆవరణలో ఇంటింటిపై జెండాలు ఎగరేసేందుకు జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు సయ్యద్‌మోహియొద్దిన్, గుండప్ప, మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, మురళీకృష్ణగౌడ్, ముత్యాల లావణ్య చందు, అడిషనల్ కలెక్టర్, జడ్పీ సిఇఓ, ఆర్‌డిఓ, ఎంఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

### సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో...



మొక్కలను నాటి నీళ్లుపోస్తున్న జెడ్పిచైర్‌పర్సన్, కలెక్టర్, అదనపుకలెక్టర్లు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 10, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, డిఆర్ఓ ఎఓ, వివిధ శాఖల అధికారులతో కలిసి ఫ్రీడం పార్కును ప్రారంభించి మొక్కలు నాటి వాటికి నీళ్ల పోశారు.

## నేడు మండల కేంద్రంలో ఫ్రీడమ్ రన్ : ఎస్ఐ

**న్యాల్‌కల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురష్కరించుకుని ఫ్రీడర్ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎసై వినయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 11న మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ఉదయం 6.30 గంటలకు 75 స్వాతంత్ర్య దినోత్సవాలను పురష్కరించుకుని 750 మీటర్ల ఫ్రీడమ్ రన్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్రీడమ్ రన్‌లో పాల్గొని తమ దేశభక్తిని చాటుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు.

## విఆర్ఏల సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తుతా

### ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సదాశివపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** విఆర్ఏల సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తుతామని సంగారెడ్డి ఎమ్మెల్యే, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. 17రోజులుగా తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఏలు చేపడుతున్నదీక్షకు బుధవారం ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను మూడు సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. విఆర్ఏల సమస్యలను పరిష్కరించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విఆర్ఏల సమస్యలను సీఎల్పీ దృష్టికి దీసుకెళ్ళి అసెంబ్లీ సమావేశంలో చర్చిస్తామని హామి ఇచ్చారు. అవసరమైతే సిఎం అపాయింట్‌మెంట్ తీసుకొని ఆయన దృష్టికి తీసుకెళ్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. రోజురోజుకు నిత్యవసర సరుకులు, గ్యాస్, పెంట్రోల్, డిజిల్ ధరలు పెరుగుతున్నాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై ఇంత భారం మోపుతోందని ఆరోపించారు. ఈ ప్రభుత్వాలు కళ్ళు తెరిచి ప్రజలు పడుతున్న భారాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో విఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు చేపల రాజు, నాయకులు సంజీవులు, దుర్గయ్య, శ్రీనివాస్, విఆర్ఏలు పాల్గొన్నారు.



విఆర్ఏలకు సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి

# వజ్రోత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం

### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** 75వ సంవత్సరాల సా వ్యతంత్ర్య దినోత్సవ వేడు కల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వజ్రోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తుందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని రంగనాయక సాగర్ వద్ద ఫ్రీడమ్ పార్కును జిల్లా అదనపు కలె క్టర్ ముజామిల్‌ఖాన్, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘణంగా జరుపుకుంటున్నామని, హరితవనోత్సవం పేరిట రంగనాయక సాగర్ వద్ద ఫ్రీడమ్ పార్కును ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా జాతీయ జెండాలను కేంద్రం సరఫరా చేయలేకపోతుందని.. కాగితాలు అంటించుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు. మేకిన్ తెలంగాణ పేరిట తయారుచేసి ఇంటింటికి జాతీయ జెండాలను ఇవ్వడంతో పాటు చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి తెలంగాణ ప్రభుత్వం 1 కోట్టి 20 లక్షల జెండాలను పంపిణీ చేస్తుందన్నారు. గాంధీ బాటలో ప్రపంచం నడిచిదంటూ.. స్వాతంత్ర్య ఫలాలు పొంది ఎన్నో విజయాలు సాధించారని కానీ గాంధీజిని అవమాన పరుస్తూ.గాడ్సేను పొగిడే సంస్థలను తరిమికొట్టాలని..అలాంటిసంస్థల నుంచి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.భావి భారత పౌరులకు సినిమా టాకీసులలో దేశభక్తిని పెంపొందించేలా దేశభక్తి చాటేలా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను ప్రదర్శించి చూపడం జరుగుతుందన్నారు.

సా వ్యతంత్ర్య వజ్రోత్సవ వేడు కల్లో ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతిని ధులు,



ఫ్రీడమ్ పార్కును ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

## బియ్యం తరలిస్తున్న లారీ సీజ్

**జహీరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** పేదలకు పంపిణి చేసిన రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్న లారీని అదుపులోకి తీసుకున్న సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పట్టణ సిఐ తోట భూపతి కథనం ప్రకారం... నియోజకవర్గంలోని కోహీర్ ప్రాంతంలో లారీ (టిఎస్ 15 యుఇ 1639)లో 360 బస్తాల్లో నింపిన 145 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. పెద్దచల్మెడ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మాపురావు ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా లారీ యజమాని రాయికోడ్ మండలం మామిడిపల్లికి చెందిన మహ్మద్ ఇబ్రహిం, బియ్యం యజమాని కోహీర్ గ్రామానికి చెందిన షాహిద్ అని తెలిపాడన్నారు. బియ్యం సంచులను అక్రమంగా కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు డ్రైవర్ ఒప్పుకున్నాడన్నారు. బియ్యం ఓనర్ పరారీలో ఉన్నట్లు వవరించారు.



బియ్యం తరలిస్తున్న లారీని స్వాదీనం చేసుకున్న పోలీసులు


చిన్నశంకరంపేటలో మొక్కలు నాటుతున్న అధికారులు,ప్రజాప్రతినిధులు

## వజ్రోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** వజ్రోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ బాగస్వాములై ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని తహసీల్దార్ రాజేశ్వర్‌రావు అన్నారు. మండల కార్యాలయం ఎదుట ఎంపీడీవో గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా 75 ఆకృతిలో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకలను ప్రజలంతా ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే కామారం తండాలో ఎంపీడీవో గణేష్ రెడ్డి మిని బృహత్ ప్రకృతి వనంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాదవి, ఎంపీవో గిరిధర్‌రెడ్డి, ఏపీవో వేంకటసాయి గౌడ్, మండల ప్రత్యేక అధికారి విజయశేఖర్‌రెడ్డి, ఎవో శ్రీనివాస్, స్థానిక సర్పంచి రాజిరెడ్డి, ఉప సర్పంచి జీవన్, టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు కోదూరి రమేష్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, ఐకెపి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి : ఎస్ఐ

**చిన్నశంకరంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** వజ్రోత్సవాలలో భాగంగా చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ సుభాష్‌గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 వంసతాలు పూర్తయిన సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో 75 మొక్కలను నాటడం జరిగిందన్నారు. మొక్కలను నాటడమే కాకుండా సంరక్షించాలన్నారు.కార్యక్రమంలో ఎఎస్ఐ లక్ష్మణ్, పోలీసులు పాల్గొన్నారు.

## నేడు 1కె రన్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** వజ్రోత్సవాల్లో భాగంగా నేడు(గురువారం) 1కే రన్ నిర్వహించనున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు. గురువారం ఉదయం 6.30 గంటలకు స్థానిక పోలీస్‌స్టేషన్ నుండి పట్టణంలోని బస్టాండ్ కమాన్ వరకు ఈ 1కే రన్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ 1కే రన్‌కు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జాతీయ జెండాను ఎగురవేయాలి : సర్పంచ్


మాందాపూర్‌తండాలో గ్రామస్థులకు జెండాను పంపిణీచేస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** గ్రామంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని మాందాపూర్ తండా సర్పంచి శారద సుధాకర్ అన్నారు. బుధవారం మాందాపూర్ తండాలో వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. అనంతరం మొక్కలను నాటారు.అలాగే జంగారాయి సర్పంచి జ్యోతి ఆధ్వర్యంలో ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి జాతీయ జెండాను గ్రామస్తులకు అందించారు. 75 వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటిపై జెండాను ఎగురవేయాలని ఆమె కోరారు. ధర్పల్లిలో సర్పంచి సిద్దిరాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో జాతీయ జెండాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రసాద్ గౌడ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల నిర్వహణ


జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**హవేళిఘనపూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** స్వాతంత్ర్యంవచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 15 రోజుల పాటు వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నామని సర్పంచి దేవాగౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కూచన్‌పల్లి గ్రామంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి దేవాగౌడ్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఏఈవో విజ్రుంభన, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అశా వర్కర్లు, గ్రామ ప్రజలు, యువజన సంఘాలు, పోలీస్ సిబ్బంది గౌస్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి : ఎంపిపి

**హవేళిఘనపూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి ఎంపీపీ శేరి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల సముదాయ ఖాళీ స్థలంలో ఎంపీపీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున 75 చిహ్నం వచ్చేటట్లుగా మొక్కలు నాటారు. అనంతరం ఇంటింటికీ జెండా పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్కూల్ తండా పాఠశాలలో పిల్లలకు జెండాలను పంపిణీ చేశారు. గురువారం మండల కేంద్రంలో 10 కే రన్ ఉన్నందున అధికారులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శైలేష్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ విజయలక్ష్మీ, ఎంపీడీవో శ్రీరామ్, ఎంపీవో ప్రవీణ్ కుమార్, ఏపీవో రాజ్‌కుమార్, ఎంపీటీసీలు మంగ్యానాయక్, రాజయ్య, సర్పంచి యశోద, సిబ్బంది పాల్గొన్నారు.

## మళ్లీ విధుల్లోకి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు

**నిజాంపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:**

ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మండల ఫీల్డ్ అసిస్టెంట్లు. బుధవారం మండల కేంద్రంలోని స్థాని ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీపీ దేశెట్టి సిద్ధిరాములు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఫీల్డ్ అసిస్టెంట్లను మళ్లీ విధుల్లోకి తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంపై రెండున్నరేండ్ల నిరీక్షణకు తెర పడిందన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసమే సమ్మె చేయడం జరిగిందని, గత రెండున్నరేండ్ల క్రింద ప్రభుత్వం వేటు వేసిందని, రాష్ట్ర ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను మళ్లీ విధుల్లోకి తీసుకుంటున్నట్లు ప్రకటించడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్లు బాల్‌రాజు, తిరుమల్, శ్రీను, ప్రేమలత, మహంకాళి, నరినసంలు, రాజు, భిక్షపతి, కైలాష్ తదితరులు పాల్గొన్నారు.


సిఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న ఫీల్డ్‌అసిస్టెంట్లు

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 10 ప్రభాతవార్త:**

యువత రాజకీయాల్లో రాణించడానికి యువజన కాంగ్రెస్ ఎంతగానో దోహదపడుతుందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ యువతను రాజకీయాల్లోకి తీసుకురావాలనే ఉద్దేశంతో నాడు యువజన కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఎప్పటికప్పుడు రాజకీయాల్లోకి కొత్త తరం రావడం ద్వారా కొత్త ఆలోచనలతో దేశ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటవుతుందని, దాని ద్వారా రాజకీయాల్లో పెనుమార్పు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నూతన ఆలోచనలతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టవచ్చన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో యువజన కాంగ్రెస్ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. ఒక సంవత్సర కాలం పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు. కార్యక్రమలో మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు రమేష్‌గౌడ్, రియాజ్ అలీ, జిల్లా జనరల్ సెక్రటరీలు, అవారి శేఖర్, ప్రేమ్ కుమార్, దయాసాగర్, మన్సూర్, సందీప్, ప్రసాద్, వాసీం, ఆదిల్, కృష్ణ, భూపతి, మల్లేష్, మధు, వినయ్, పరమేష్, శాంతి కుమార్, సూర్య, దాస్, జగదీష్, శ్రీశైలం, రవి, అఖిల్, ప్రకాష్, రఘు, నందు తదితరులు పాల్గొన్నారు.


జెండాను ఎగురవేస్తున్న జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి


ఔదత్‌పూర్‌లో మొక్కలు నాటి జండాను పంపిణి చేస్తున్న దృశ్యం

## ప్రతి ఇంటిపై జండా ఎగరేయాలి : ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, ఆగస్టు 10,ప్రభాతవార్త:** మండలంలోని ఔదత్‌పూర్ గ్రామంలో బుధవారం వజ్రోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మొక్కలు నాటి ప్రజలకు జాతీయ జండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగరేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయాధికారి నరసింహారావు, మండల రైతు సమన్వయ సమితి కో- ఆర్డినేటర్ నందు పాటిల్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పండరి, గ్రామ సర్పంచ్ రాజుకుమార్, ఎంపిడిఓ, ఏఓ వెంకటేశం, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నాగల్‌గిద్ద పాఠశాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవం

**నాగల్‌గిద్ద, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి జెండా పంపిణీ చేశారు. బుధవారం నాగల్‌గిద్దలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వజ్రోత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయకుమార్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, సర్పంచ్ శివాజీ, ఉపాధ్యాయులు శేరికా రమేష్, అనిత, వెంకట్‌రావు, నగేష్, ప్రహ్లద్, గైరమ్మ, సుమిత్ర, సర్దార్, భవాని, ఎపియం తిక్క నాయక్, పంచాయితీ కార్యదర్శి దత్తు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుల్కల్‌లో స్వతంత్ర్య భారత్ వజ్రోత్సవాలు


మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధుల దృశ్యం

**పుల్కల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండలంలో బుధవారం స్వతంత్ర్య భారత వజ్రోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. పుల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయం ఫ్రీడమ్ ఫర్ పార్క్ ఆవరణలో 75 మొక్కలు, బస్వాపూర్ గ్రామ పంచాయతీలో 750 మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, ఎంపిపి చైతన్య విజయభాస్కర్‌రెడ్డి, ఆత్మకమిటీ ఛైర్మన్ యాదగిరిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ, తహసీల్దార్, ఎంపిఓ, కస్తూర్బా గాంధీ పాఠ శాల ప్రిన్సిపల్, వ్యవసాయాధికారి, ఎంపిపి సూపరింటెండెంట్, ఏపిఎం, ఏపిఓ, ఇసి, టిఏ, పంచాయతీ కార్యదర్శి, ఐకెపి సభ్యులు, సర్పంచులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని కోదూర్ గ్రామంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సరిత, బిసి యువజన సంఘాల సమతి మండల అధ్యక్షులు రవీందర్, నాయకులు అనీల్, ముత్యంగౌడ్, బిజెపి నాయకులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటారు-జెండాలు పంచారు


కళాశాలలో మొక్కలు నాటుతున్న పోలీసులు, ప్రిన్సిపాల్‌ల దృశ్యం

**న్యాల్‌కల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండలంలో బుధవారం స్వతంత్ర్య భారత్ వజ్రోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని హద్నూర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు, విద్యార్థులతో కలిసి 75 మొక్కలు నాటారు.అనంతరం ఆయా గ్రామాల్లోని పంచాయతీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కల్బేమల్ గ్రామంలో సర్పంచ్ మహిపాల్ నేతృత్వంలో అంగన్ వాడి టీచర్లు, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహీం, ప్రధానోపాధ్యాయులతో కలసి జెండాలను పంపిణీ చేశారు. మల్గి గ్రామంలో సర్పంచుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ మారుతియాదవ్ నేతృత్వంలో ఎంపి టిసి సభ్యులు శివానంద శ్రీపతి, ప్రజాప్రతినిధులు, అధికారులు విఠల్, నర్సారెడ్డి, మహేష్, శాంతికుమార్, తుకారం, జావిద్, అమీర్, కృష్ణ, నగేష్‌లతో కలసి జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. హద్నూర్‌లో రూరల్ సిఐ భరత్‌కుమార్, ఎస్ఐ వినయ్‌కుమార్, ఎఎస్ఐలు వెంకటేశ్, ఇక్బాల్, కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమృత్, పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ మాతంశెట్టి వీర మణి రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ షబ్బీర్‌ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాట్మెంటన్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయండి

**-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్**

**సదాశివపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న డివైఎఫ్ఐ మండల స్థాయి బ్యాట్మెంటన్ టౌర్నమెంట్‌ను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సాధించు కుని 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డివైఎఫ్ఐ అధ్వర్యంలో ఈ టౌర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలో ఉన్నటువంటి బ్యాట్మెంటన్ క్రీడాకారులు పాల్గొని ప్రతిభను చాటుకోవాలన్నారు. బ్యాట్మెంటన్ క్రీడాకారులు తమ పేర్లను శుక్రవారం సాయంత్రం 5గంటల లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 9866848941, 9652424413 నంబర్లను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో ఎంఎ గని, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


జెయన్‌టియులో వజ్రోత్సవ కార్యక్రమం జరుపుకుంటున్న దృశ్యం

## జెఎన్‌టియు కళాశాలలో వజ్రోత్సవ కార్యక్రమం

**చౌటకూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ జెయన్‌టియు కళాశాలలో బుధవార స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి నర్సింహా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 10వ తారీఖు నుంచి 22వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో విభాగ అధిపతులు ప్రొఫెసర్లు రాగవేందర్‌రావు, బివి రామ్, నరేష్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన అధికారులు నాయకులు


మొక్కలు నాటుతున్న ఎంపీపీ జడ్పీటీసీ అధికారులు

**సిర్గాపూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** సిర్గాపూర్ పిఎస్‌లో బుధవారం ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి,సి.ఐ. వెంకటేశ్వర్లు, ఎస్ఐ నారాయణ పోలీసుస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఖాళీ ప్రదేశాలోల మొక్కలను నాటాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీఓ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పండుగ జరుపుకోవాలి


తుర్కాపల్లి పంచాయతీలో జెండాలను చూపుతున్న దృశ్యం

**నారాయణఖేడ్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని నారాయణఖేడ్ మండల తెరాస పార్టీ అధ్యక్షులు పరమేశ్వర్ అన్నారు. బుధవారం తుర్కాపల్లి గ్రామపంచాయతీలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని ఆయన అన్నారు. 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జెండాలను ఎగరవేయాలని ఆయన గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## అనుమతులు లేని క్లీనిక్‌ను నోటీసులు


ప్రయివేటు క్లీనిక్‌ను తనిఖీ చేస్తున్న డిప్యూటీ డిఎంహెచ్‌లో శంకర్

**జహీరాబాద్ (కోహీర్), ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన కోహీర్ పట్టణంలో ఎలాంటి అనుమతులు, పత్రాలు లేకుండా అక్రమంగా కొనసాగుతున్న ఓ ప్రయివేటు క్లీనిక్‌ను డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌లో డాక్టర్ శంకర్ సీజ్ చేశారు. బుధవారం డాక్టర్ శంకర్ క్లీనిక్‌కు చేరుకుని ఆస్పత్రి నిర్వాహణ అనుమతి పత్రాలు, క్లీనక్ నిర్వాహణకు అవసరమైన పత్రాలను పరిశీలించగా అవేవి సక్రమంగా లేనట్లు డాక్టర్ శంకర్ గుర్తించారు. అనుమతులు లేకుండా క్లీనిక్ నిర్వహిస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు అందడంతో డాక్టర్ శంకర్ క్లీనిక్‌ను పరిశీలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా క్లీనిక్ నడుపుతున్నందుకు క్లీనిక్‌ను నోటీసులు జారీ చేశామని, త్వరలోనే చర్యలు తీసుకుంటామని డాక్టర్ శంకర్ పేర్కొన్నారు.

## పోలీసు ఠాణాలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

జహీరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త: స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భాన్ని పురష్కరించుకుని బుధవారం పట్టణంతో పాటు చిరాగ్‌పల్లి పోలీసు ఠాణాల్లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మొక్కలను నాటారు. కార్యక్రమంలో డిఎస్‌పి రఘు, సిఐ తోట భూపతి, పట్టణ, చిరాగ్‌పల్లి ఎస్ఐలు శ్రీకాంత్, కాశీనాథ్, టిఆర్ఎస్ నాయకులు మంకాల్ సుభాష్, గుండప్ప, శ్రీనావాస్‌రెడ్డి, మోయినోద్దిన్, కిషన్‌పవర్, ఎంపిడిఓ సుమతి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

## జాతీయ జండాలు ఎగిరేద్దాం-దేశభక్తిని చాటుకుందాం

**-తహసీల్దార్ కిష్టయ్య**

**చౌటకూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:** వజ్రోత్సవాలను పురష్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జండాను ఎగరేసుకుని దేశభక్తిని చాటుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తహసీల్దార్ కిష్టయ్య సూచించారు. బుధవారం మండల కేంద్రమైన చౌటకూరులో సర్పంచ్ వీరమణి మొగులయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి జాతీయ జండా పంపిణి కార్యక్రమం నిర్వహించారు. వజ్రోత్సవాలను పురష్కరించుకుని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 75 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సందీప్, ఉప సర్పంచ్ మన్నే నాగయ్య, వార్డు సభ్యులు రాజు కైసర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దీక్షచేస్తున్న వారికి మద్దతు తెలుపుతున్న యువజన కాంగ్రెస్ నేతలు

## ఎస్సీ వర్గీకరణ దీక్షకు యువజన కాంగ్రెస్ మద్దతు

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 10 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో 10 రోజులకుపైగా దీక్ష చేపట్టడం జరిగింది. దీక్షకు బుధవారం యువజన కాంగ్రెస్ పక్షాన పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వర్గీకరణ కోసం ముందడుగు వేశారని గుర్తుచేశారు. గతంలో ఎన్నికలో సమయంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేపడతామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో ఉన్న టీఆర్‌ఎస్ ప్రభుత్వం కూడా వారి వైఖరిని తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు రమేష్‌గౌడ్, రియాజ్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, ఆదిల్, శాంతి కుమార్, శ్రీశైలం, సందీప్, ప్రసాద్, వాసీం తదితరులు పాల్గొన్నారు.

## హామీలను మరచిపోయిన మంత్రి హరీష్‌రావు

**-మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి**

**పాపన్నపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రహదారి నిర్మాణ పనులకు మంత్రి హరీష్‌రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందరర్ రెడ్డి హామి చేసి రెండేళ్లు పూర్తవుతున్నా రోడ్డు పనులు పూర్తి చేయడంతో పూర్తిగా విఫలమయ్యారని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం శశిధర్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ మేయిన్ రోడ్ నుంచి పాపన్నపేట గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు పనులు సగం వరకే సిసి రోడ్డు వేసి మిగతా సగాన్ని నిధులు లేవంటూ పనులను ఆపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసంపూర్తిగాఉన్న రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో ప్రయాణానికి సంకటంగా మారిందని విచారం వ్యక్తం చేశారు. వర్షం పడితే కాలినడకకు సైతం ఆస్కారం లేకుండా పోయిందని దుయ్యబట్టారు. మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు స్పందించి రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వజ్రోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల**


మొక్కలు నాటుతున్న ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల

**కొల్చారం, ఆగస్టు 10 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్, సర్పంచి ఉమ రాజాగౌడ్‌లు అన్నారు. బుధవారం కొల్చారంలోని సాంఘిక సంక్షేమ గురుకులపాఠశాలలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం మహిళలు, విద్యార్థులచే జాతీయ జెండాలను పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సూపరింటిండెంట్ విఠల్ నాయక్, ప్రిన్సిపాల్ జయలక్ష్మీ, ఏపీవో మైపాల్‌రెడ్డి, ఎంపీవో కృష్ణవేణి, గ్రామకార్యదర్శి అంజయ్య, టీఆర్‌ఎస్ నాయకులు సంతు, కాశీ, ఏపీఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో మొక్కలు నాటిన ప్రత్యేక అధికారి

**పావన్నపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** స్వాంతత్ర భారత వజ్రోత్సవాలను పురష్కరించుకుని మండల కేంద్రమైన పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి బీమయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఆస్పత్రి డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో టిఆర్‌ఎస్ నాయకులు, ఆస్పత్రి సిబ్బంది మొక్కలు నాటారు. కార్యక్రమంలో టిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, అధికారులు, నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, వెంకటేవం, చందర్, శ్వేత, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో గోడపత్రిక ఆవిష్కరణ


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఓపెన్ స్కూల్ విధానాన్ని అభ్యాసకులు సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ ఉమ్మడి మెదక్ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటస్వామి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన పాపన్నపే ఉన్నత పాఠశాలలో పాఠశాల సిబ్బందితో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఓపెన్ స్కూల్ ఇంచార్జి వీరేశం, నాగరాజు, రమేష్ చౌదరి, స్వామి, వేణుగోపాల్‌రెడ్డి, నాగరాజు, సుభాష్, నరేందర్, శశి కుమార్ రెడ్డి, మధు, నాగమణి, యశోద, సుకన్య పాల్గొన్నారు.

## జేఈఈ మేన్స్‌ల ప్రతిభ చాటిన అరవింద్

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** జెఈఈ మేన్స్‌లో సంగారెడ్డి పట్టణంలోని రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాడు. ంగారెడ్డి పట్టణానికి చెందిన విద్యార్థి కె అరవింద్ జాతీయ స్థాయిలో 1183వ ర్యాంక్‌ను కైవశం చేసుకుని సత్తా చాటాడని కళాశాల ప్రిన్సిపలన కృపానిధి పరిడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థి అరవింద్‌ను ప్రిన్సిపాల్ శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి అభినందించడంతో పాటు 10వేల నగదు పురష్కారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులను. అరవింద్ కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలం మిర్జాపల్లిలో బుధవారం జరిగింది. రైల్వే ఎస్ఐ తావునాయక్ కథనం ప్రకారం... మిర్జాపల్లి గ్రామానికి చెందిన స్వామి(61) స్థానికంగా ఉన్న హోటల్లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఉదయం రేషన్ బియ్యం తీసుకోవడానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో మిర్జాపల్లి రైల్వేస్టేషన్ వద్ద పట్టాలను దాటుతుండగా తిరుపతి నుండి పూర్ణ జంక్షన్‌కు వెళ్లే రైలు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో స్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ద్విచక్రవాహనాలు ఢీ.. ఒకరి మృతి

**పాపన్నపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రెండు ద్విచక్ర వాహనాలు డీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బాచారం గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ కథనం ప్రకారం గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ (22) జేసిబి డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనంపై నార్సింగి నుంచి చిత్రియాల్‌కు వెళుతున్న క్రమంలో బాచారం గ్రామ సమీపంలో బాచారం గ్రామానికి చెందిన కుమ్మరి యాదగిరి కుమారుడు మైనర్ బాలుడు బన్నీ ద్విచక్ర వాహనంపై నార్సింగి వైపు వెళుతున్న క్రమంలో రెండు వాహనాలు డీకొన్నాయి. ప్రమాదాన్ని గమనించి స్థానికులు ప్రమాదంలో గాయాలకు గురైన ఇరువురిని ఆస్పత్రికి తరలించగా విజయ్‌కుమార్ పరిస్థితి విషమంగా ఉండటంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స అందుకుంటు బుధవారం ఉదయం తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ నారాయణ తెలిపారు.

